పత్రికాప్రకటన కాకినాడ, సెప్టెంబర్ 22, 2018.

గ్రామదర్శిని కార్యక్రమంలో ప్రజా సంతృప్తి (సిటిజన్ శాటిస్‌ఫ్యాక్షన్) అత్యంత అవసరమని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా అన్నారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ దర్శిని కార్యక్రమానికి గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు నియమించబడిన నోడల్ అధికారులు, ప్రతీవారం క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని కలక్టర్ ఆదేశించారు. శనివారం కాకినాడలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నోడల్ అధికారులు, మండల, మున్సిపాలిటీలు, వార్డుల నోడల్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, మరియు 1069 గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులతో గ్రామదర్శిని పై కలక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుండి సంతృప్తికరమైన ప్రజాభిప్రాయం రావాలని రేషన్, పింఛన్, వ్యక్తిగత మరుగుదొడ్లు, చంద్రన్న బీమా, విద్యుత్, స్కాలర్‌షిప్పులు, పసుపు కుంకుమ, చంద్రన్న సంక్రాంతి కాను, క్రిస్మస్ కానుక తదితర అంశాలన్నిటిపైనా ప్రజల సంతృప్తి స్థాయి పెరగాలని ఎక్కడైనా ఈ అంశాలలో ప్రజల నుండి తక్కువ స్థాయిలో సంతృప్తి వ్యక్తమయితే ఆయా పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందించి సంతృప్తి స్థాయినిపెంచాలని ఆదేశించారు. నోడల్ అధికారులు గ్రామ దర్శిని సందర్శన వివరాలను ప్రతీ వారం క్రమం తప్పకుండా ఆన్‌లైన్‌లో నివేదికలు సమర్పించాలన్నారు. గత ఐదు వారాల్లో జిల్లాలో నిర్వహించిన గ్రామ దర్శిని ప్రగతి పై నియోజకవర్గ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు నోడల్‌అధికారులతో అన్ని అంశాలపైనా కలక్టర్ విడి విడిగా సమీక్షించారు. గ్రామలను ఒక్కసారి కూడా సందర్శించని అధికారులపై కలక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాబోయే రోజులలో ఇదే పునరావృత్తమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రేషన్, పింఛన్, స్కాలర్‌షిప్పులు, చంద్రన్నకానుక, వ్యక్తిగత మరుగుదొడ్లు, తదితర అంశాలలో సంతృప్తికరంగా లేనివాటిని సరి చేసుకోవాలని నోడల్ అధికారులను కలక్టర్ ఆదేశించారు. త్వరలో తాను సందర్శించే గ్రామ దర్శినిలో ప్రజల నుండి వారి అభిప్రాయాలను తీసుకుంటానని అధికారులు గ్రామాలకు వస్తున్నదీ లేనిదీ, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నదీ లేనిది ప్రజల నుండి అభిప్రాయాలు తీసుకుని, ఎక్కడైన ప్రజల నుండి అసంతృప్తి వ్యక్తమైనా, అధికారులు గ్రామాలకు రావడంమ లేదని తెలిసినా చర్యలు తప్పవని కలక్టర్ హెచ్చరించారు. గ్రామ స్థాయిలో లోపాలు ఉంటే నియోజకవర్గ నోడల్ అధికారులు మండల స్థాయి నోడల్ అధికారులు, గ్రామ స్థాయి ప్రత్యేకాధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఏఏ పథకాలు ప్రజలకు చేరువ కావడం లేదో సమీక్షించి, వాటిని ప్రజలకు అందేలా చూడాలని కలక్టర్ తెలియజేశారు. మరో రెండు వారాలలో గ్రామదర్శిని పై జిల్లాలో మరో మారు సమీక్షిస్తానని కలక్టర్ తెలియజేశారు.

ఈ సమావేశంలో జేసి-2 సిహెచ్.సత్తిబాబు, రాజమహేంద్రవరం సబ్ కలక్టర్ సాయికాంత్ వర్మ, రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ, రంపచోడవరం, చింతూర్ ఐటిడిఏ పిఓలు నిషాంత్ కుమార్, అభిషిక్త్ కిషోర్, అమలాపురం ఆర్‌డిఓ బి.వి.రమణ, కాకినాడ ఆర్‌డిఓ ఎల్.రఘుబాబు, పెద్దాపురం ఆర్‌డిఓ ఎన్ఎస్‌విబివి రాయుడు, రామచంద్రపురం ఆర్‌డిఓ చంద్రశేఖర్, సిఇఓ, సెట్రాజ్ ఎస్.మల్లిబాబు, సిపిఓ రత్నబాబు, అన్ని మున్సిపాలిటీల కమీషనర్లు, అన్ని మండలాల నోడర్‌అధికారులు, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )